

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# రూ.345 కోట్లతో ఆలయ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం

- పర్యాటక కేంద్రంగా, టూరిజం హబ్‌గా మారబోతున్న శక్తిపీఠం
- అమ్మవారికి, స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించిన దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ



పూజలో పాల్గొన్న మంత్రి కొండ సురేఖ, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్

**అలంపూర్ సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా అష్టాదశ శక్తి పీఠాల్లో ఐదవ శక్తిపీఠం తెలంగాణ రాష్ట్రంలో ఏకైక శక్తిపీఠమైన అలంపూర్‌లోని శ్రీజోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ దర్శించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున జోగులాంబ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆలయాలకు దేవాదాయ శాఖ మంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ రాధా వారికి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఈ ఓ.దీప్తి పాలక మండలి సభ్యులు, ఆలయ అర్చకులు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తరఫునుండి స్వామివారి అర్చకులకు పట్టు వస్త్రాలను అందజేసి స్వామివారి ఆలయంలో అభిషేకాలు చేశారు. అనంతరం అమ్మవారి ఆలయంలో పట్టు వస్త్రాలను మంత్రి కొండ సురేఖ అర్చకులకు అందజేశారు. అనంతరం అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు దేవాదాయ శాఖ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రెటరీ చేశారు. అలంపూర్‌లోని శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాల్లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.. ఎనిమిదవ రోజు మహా గౌరీ దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తున్నారు. ఈరోజు స్వామివారికి, అమ్మవారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అందజేసిన అనంతరం దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ముందుగా వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు.. మొదటగా గణపతి పూజ..బాల బ్రహ్మేశ్వర స్వామికి అభిషేకాలు నిర్వహించి ఆలయంలో కుంకుమార్చన నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు..ఆలయ అర్చకులు ఆలయ విశిష్టతను వివరించి తీర్థప్రసా దాలు ఇచ్చి అమ్మవారి జ్ఞాపికను అందజేసి వేద ఆశీర్వచనం అందించారు..అనంతరం జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి శాంతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,గద్వాల్ సంస్థానం వారసుడు రాజాకృష్ణ రాంభూపాల్ ఆలయ బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం ఆనందదాయకమని.. గద్వాల్ సంస్థాన వారసుడు జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి టెంపుల్ కి ట్రస్టీగా ఉంటారని భవిష్యత్తులో వారి వారసులే దేవస్థానంకి ట్రస్టీలుగా కొనసాగుతారని ఇప్పుడున్న పాలకమండలి గడువు పూర్తయినందున త్వరలోనే కొత్త కమిటీ ఏర్పాటు చేస్తామని..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలంపూర్ పట్టణాన్ని ఆలయాల సముదాయాన్ని పర్యాట కేంద్రముగా టూరిజం హబ్ గా మార్చేందుకు మొదటి పేజ్‌లో 33 కోట్లు.. రెండో పేజ్ లో 24 కోట్లు..మూడవ పేజ్‌లో 345 కోట్లతో డిపిఆర్ సిద్ధం చేస్తున్నామని ఐదవ శక్తిపీఠమైన జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దమే ప్రభుత్వ లక్ష్యమని ఆలయాలను అభివృద్ధి చేయడం వలన చుట్టుపక్కల రాష్ట్రాలు నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి టూరిజం పెరిగే అవకాశం ఉందని అలాగే ఏపీలో ఉన్న జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి పొలాలను ఆలయ అభివృద్ధికి ఎలా ఉపయోగించాలో చర్చిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ చైర్మన్ కొంకల నాగేశ్వర్‌రెడ్డి, జోగులాంబ గద్వాల జిల్లాగ్రంధాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, ధర్మకర్తలు అడ్డాకుల రాము, జగన్మోహన్, ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా, అలంపూర్ సిఐ రవిబాబు ఎస్ఐ వెంకటస్వామి ఆధ్వర్యంలో భారీ బందో బస్తు నిర్వహించారు.



పట్టు వస్త్రాలను సమర్పించిన దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ



అభిషేకం చేస్తున్న దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ

# స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్ ఫైవ్‌మెన్ కమిటీలు

- జడ్చర్ల నియోజకవర్గ, మండల స్థాయిల్లో కమిటీల ఏర్పాటు
- కమిటీలు బలమైన అభ్యర్థులను సూచించాలి
- అక్టోబర్ 5లోగా మండల కమిటీల నివేదిక రావాలి
- అక్టోబర్ 7లోగా నియోజకవర్గ కమిటీ నివేదిక ఇవ్వాలి
- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి

**జడ్చర్ల, సెప్టెంబరు29 ప్రభాతవార్త:** స్థానిక ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం ఖరారైన రిజర్వేషన్లను దృష్టిలో ఉంచుకొని ఆయా స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక కోసం ఐదు మంది సభ్యులతో అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి ఎన్నికల సలహా (అడ్వైజరీ)కమిటీలను నియమించడం జరిగిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు.సోమవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో కమిటీల వివరాలను ఎమ్మెల్యే వివరించారు. నియోజకవర్గ స్థాయి సలహా కమిటీ లో సభ్యులుగా అశోక్‌యాదవ్, బుక్కా వెంకటేశం, నిత్యానందం, సర్ఫరాజ్, చౌటు యాదయ్యను ఎంపిక చేసామని చెప్పారు. జడ్చర్ల రూరల్ మండల సలహా కమిటీలో సభ్యులుగా బూర్ల వెంకటయ్య, గంగాపురం జనార్ధన్ రెడ్డి, రాజుగౌడ్, లింగంపేట్ తిరుమల్‌రెడ్డి, కొండేడ్‌రవిని ఎంపిక చేసామని తెలిపారు. మిడ్జిల్ మండల సలహా కమిటీలో షభ్యులుగా అల్వాల్‌రెడ్డి, సాయిలు, వెంకటయ్య, మల్లికార్జున్‌రెడ్డి,గౌస్, ఊర్కొండ మండల సలహా కమిటీ సభ్యులుగా వెంకటయ్యగౌడ్, తిరుపతి రెడ్డి, అయ్యూబ్ పాషా,మనోహర్‌రెడ్డి, రమేష్ నాయక్‌ను ఎంపిక చేసామన్నారు. నవాబుపేట మండల సలహా కమిటీ సభ్యులుగా రామచంద్రయ్య, కారుకొండ భూపాల్‌రెడ్డి, కూచూరు సురేష్,తులసీరామ్ నాయక్, రేకుల చౌడాపూర్ శర్మ, రాజాపూర్ మండల సలహా కమిటీ సభ్యులుగా ఖానాపూర్ శేఖర్ గౌడ్,శీను నాయక్, కల్లేపల్లి శ్రీశైలం, చొక్కంపేట లక్ష్మయ్య, రమేష్ రెడ్డి, బాలానగర్ మండల సలహా కమిటీ సభ్యులుగా శంకర్ నాయక్, ఆదిత్యారెడ్డి, దత్తు, గుండేడ్ నర్సింహారెడ్డి, నందీశ్వర్లను ఎంపిక చేసినట్లు అనిరుధ్ రెడ్డి వివరించారు. మండల స్థాయి సలహా కమిటీలలోని సభ్యులు తమ పరిధిలోని గ్రామ కాంగ్రెస్ కమిటీలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో చర్చించి ఇందిరమ్మ కమిటీల సభ్యులతో సమన్వయం చేసుకొని, వారి సంతకాలు తీసుకొని, రిజర్వేషన్ల ప్రకారంగా ఆయా స్థానాలలో ఒక్కొక్క స్థానానికి ఇద్దరు అభ్యర్థులకు తగ్గకుండా బలమైన అభ్యర్థుల పేర్లను సూచించాలని ఎమ్మెల్యే కోరారు. ఆయా స్థానాలకు తాము సూచించిన అభ్యర్థుల పేర్లతో కూడిన నివేదికను మండల సలహా కమిటీలు నియోజకవర్గ సలహా కమిటీలకు అందించాలని చెప్పారు. నియోజకవర్గ సలహా కమిటీ –మిగతా4లో..






మాట్లాడుతున్న ఎన్నికల అధికారి, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

## జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- స్థానిక సంస్థల ఎన్నికలకు పూర్తి స్థాయిలో సంసిద్ధంగా జిల్లా యంత్రాంగం
- స్థానిక ఎన్నికల కోసం బాలెట్ బాక్సులు, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- నాగర్‌కర్నూలు జిల్లాలో ఎంపీటీసీ, జడ్పిటిసిలకు 2 విడతల్లో...
- గ్రామపంచాయతీ ఎన్నికలు 3 విడతల్లో ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా జిల్లా యంత్రాంగం
- ఎన్నికల అధికారి, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు, రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఎన్నికల షెడ్యూల్‌ను సోమవారం ప్రకటించిందని ఎంపీటీసీ (మండల పరిషత్ టెర్మినల్ కమిటీ), జడ్పీటీసీ (జిల్లా పరిషత్ టెర్మినల్ కమిటీ), గ్రామ పంచాయతీ ఎన్నికలు మొత్తం ఐదు దశల్లో నిర్వహించనున్నారు. తొలి రెండు దశల్లో ఎంపిటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా, రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ఎన్నికల నిర్వహణ, మోడల్ ప్రవర్తన నియమావళి అమలు, లా అండ్ ఆర్డర్ పరిస్థితుల పర్యవేక్షణ వంటి అంశాలపై స్పష్టమైన దిశానిర్దేశాలు చేశారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) ఐ.రాణి కుముదిని, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్, ఎన్నికల నిర్వహణ, మోడల్ ప్రవర్తన నియమావళి అమలు, లా అండ్ ఆర్డర్ నిర్వహణ తదితర అంశాలపై ఎస్పీలు, జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదనపు కలెక్టర్ దేవసహాయం, డిప్యూటీ కలెక్టర్లు కె.హర్షవర్ధన్, టి.అశోక్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) ఐ.రాణి కుముదిని మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, సున్నిత ప్రాంతాల్లో అదనపు బలగాల మోహరింపు, ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలపై కలెక్టర్లు, పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ వీడియో కాన్ఫరెన్స్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పిటిసి, గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఎన్నికల నియమావళి అనుసరిస్తూ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు 2 విడతలలో జరుగుతాయని వివరించారు. మొదటి విడతలో 109 ఎంపీటీసీ స్థానాలు, 9 జెడ్పీటీసీ స్థానాలకు బిజినపల్లి, నాగర్‌కర్నూల్, తిమ్మాజిపేట, తాడూరు,తెలకపల్లి, కల్వకుర్తి,ఊర్కొండ, వెల్దండ, వంగూర్ మండలాల్లో ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. రెండో విడతలో 105 ఎంపీటీసీ స్థానాలు, 11 జెడ్పీటీసీ స్థానాలకు అచ్చంపేట, అమ్రాబాద్, బల్మూర్, లింగాల, పదర, ఉప్పునుంతల, చారకొండ, కొల్లాపూర్, పెంట్లవెల్లి, కోడేరు, పెద్దకొత్తపల్లి మండలాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సిబ్బంది నియామకం, మొదటి విడత శిక్షణ తరగతులు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు కూడా తెలిపారు. మొదటి విడతలో నాగర్ కర్నూల్, కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బిజినపల్లి, నాగర్ కర్నూల్, తిమ్మాజిపేట, కొల్లాపూర్, పెంట్లవెల్లి, కోడేరు, పెద్దకొత్తపల్లి మండలాల్లో 151 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు జరుగుతాయి. రెండో విడతలో అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని అచ్చంపేట, అమ్రాబాద్, బల్మూర్, లింగాల్, పదర, ఉప్పునుంతల, చారకొండ మండలాల్లో 158 గ్రామ పంచాయతీల్లో, మూడో విడతలో కల్వకుర్తి, నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని కల్వకుర్తి, ఊరుకొండ, వెల్దండ, వంగూర్, తాడూర్, తెల్కపల్లి మండలాల్లో 151 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. అంతేకాక, జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు అవసరమైన అన్ని బాలెట్ బాక్సులు –మిగతా4లో..



దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు
ఐదో శక్తిపీఠం జోగులాంబ ఆలయంలో
అమ్మవారు భక్తులకు మహాగౌరి దేవిగా దర్శమిచ్చారు.
( అలంపూర్ , సెప్టెంబరు 29, ప్రభాతవార్త )

## స్థానిక 'హల్‌చల్'



- వచ్చే నెల 9 నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్లు
- 42 శాతం బీసీల రిజర్వేషన్లతో అంచనాలు తారుమారు..
- రెండు విడతల్లో జెడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికలు
- భూత్పూర్‌లో 10 ఎంపీటీసీ, జెడ్పీటీసీకి ఎన్నికలు

**భూత్పూర్,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త:** స్థానిక ఎన్నికలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పాటుగా,ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో స్థానిక నేతల్లో ఎన్నికల హల్‌చల్ మొదలైంది.రాష్ట్ర ప్రభుత్వం గతేడాది చేపట్టిన బీసీ కులగణన ఆధారంగా బీసీలకు ఈ ఎన్నికలకు 42శాతం రిజర్వేషన్ ప్రకటించడంతో పదవుల కోసం టికెట్ల నాశించిన కొందరు బీసీయేతర సామాజిక వర్గ నేతల్లో గుబులు మొదలైందనే చెప్పాలి.భూత్పూర్ ఎంపిపి పదవికి బీసీ మహిళకు కేటాయించడం,జిల్లా పరిషత్ బీసీ జనరల్ కు కేటాయించడంతో టికెట్లను ఆశించి భంగపడ్డ కొందరు నేతలు తీవ్ర అసంతృప్తితో పాటు నిరాశా నిస్పృహలకు లోనవుతున్నారని చెప్పక తప్పదు.జిల్లా పరిషత్ చైర్మన్ పదవిపై కన్నేసిన భూత్పూర్ మండలానికి కొందరు అధికార పార్టీ నేతలు 42శాతం బీసీ రిజర్వేషన్ల వల్ల కొంత అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. వీరు ఏకంగా స్థానిక ఎమ్మెల్యేతో తమ గోడును వెలిబుచ్చుకున్నట్లు కూడా విశ్వసనీయ సమాచారం.జిల్లా పరిషత్ చైర్మన్ పదవి బీసీకే రిజర్వుకావడంతో పాటు మండల పరిషత్ చైర్మన్ పదవీ కూడా బీసీ మహిళకే దక్కడంతో ఈ పదవులను ఆశించిన అధికార పార్టీ నేతలు ఇక చేసేదేముందనివారు ఎమ్మెల్యే ముందు తమ గోడును వెలిబుచ్చినట్లు సమాచారం.అధికార పార్టీ పరిస్థితిలా ఉంటే ప్రతిపక్ష బీఆర్ఎస్ మాత్రం చాపకింద నీరులా స్థానిక ఎన్నికల్లో తాము పోగొట్టుకున్న పూర్వవైభవాన్ని తిరిగి సాధించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలు రెండు విడతలుగా జరుగుతాయని –మిగతా4లో..

## జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది

**నారాయణ పేట, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. ప్రజావాణి సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో కొత్త ప్రాజెక్టులు మంజూరులు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.అలాగే నాల్గవ తరగతి ఉద్యోగి నుండి కలెక్టర్ వరకు కాంట్రాక్టు సిబ్బంది సహా ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ పరిధిలో పనిచేయాల్సి ఉంటుందని రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటే అది ఉల్లంఘనగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోడ్ అమల్లోకి వచ్చిన ప్రాంతాల్లో వెంటనే రాజకీయ పోస్టర్లు ఫ్లెక్సీలుగోడరాతలు తొలగించాలని ఆదేశించారు. సోమవారం నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు నియమావళి అమల్లో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్.శ్రీను జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## శ్రీశైలం డ్యాంకు 6లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

- 10గేట్లు 23అడుగులు ఎత్తి సాగర్‌కు నీటివిడుదల
- 883.20 అడుగులకు చేరుకున్న నీటిమట్టం
- జూరాలకు 5.66లక్షల క్యూసెక్కుల వరద
- 39 గేట్లు ఎత్తి నీటివిడుదల

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణానదీ పోటెత్తుతున్నది. దీంతో కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. శ్రీశైలం డ్యాం నిండుకుండలా మారింది. సోమవారం సాయంత్రం 6గంటల సమాచారం మేరకు డ్యాం నీటిమట్టం 885అడుగులకు గాను 883.20 అడుగులకు చేరింది. డ్యాంసామర్థ్యం 215.8070టీఎంసీలకు 205.6627టీఎంసీలకు చేరింది.జలాశయానికి జూరాల స్పిల్‌వే ద్వారా 560183 క్యూసెక్కులు, సుంకేసులనుంచి35,380క్యూసెక్కులు,హంద్రీ నుంచి 4,800క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. శ్రీశైలం జలాశయంలోని ఎడమ,కుడి విద్యుదుత్పత్తి కేంద్రాలకు 64,441క్యూసెక్కులు విడుదల చేశారు. డ్యాం 10గేట్లు 23అడుగులు ఎత్తి 5,22,040క్యూసెక్కుల వరద దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం నుంచి మొత్తంగా6,00363క్యూసెక్కుల వరదనాగార్జున సాగర్‌కు విడుదల అవుతున్నది. జూరాలకు ఎగువన కర్ణాటకలో కురుస్తున్న వర్షాలకు ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాంల గేట్లు ఎత్తివేశారు. జూరాల ప్రాజెక్టుకు 5,66,000ఇన్‌ఫ్లో నమోదు కాగా, 39గేట్లు ఎత్తి దిగువకు 5,61,640క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల పూర్తి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 2.648టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. అవుట్‌ఫ్లో 5,61,981క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదైంది.



శ్రీశైలం ప్రాజెక్టు నుంచి విడుదలవుతున్న నీరు

## సాహసం చేసి.. ప్రాణాలు కాపాడి

**దేవరకద్ర, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** వారం రోజుల నుండి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. కౌకుంట్ల ఇశ్రంపల్లి గ్రామాల మధ్య గల వాగులో భారీ వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. సోమవారం ఇస్రంపల్లి గ్రామానికి చెందిన పాషా ఇస్రంపల్లి వాగు దాటేందుకు ప్రయత్నించగా నీటి ప్రవాహంతో కొట్టుకుపోతుండగా, కౌకుంట్ల మండలానికి చెందిన మల్లేష్ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వెంటనే స్పందించి నీళ్లలోకిదూకి ఇస్రంపల్లి పాషను కాపాడాడు. విచిత్రం ఏంటంటే కొట్టుకుపోతున్న యువకుడ్ని చూస్తూ అందరూ వీడియోలు తీస్తున్నారు కానీ కాపాడడం లేదు. వెంటనే మల్లేష్ మాత్రం జేబులో సెల్‌ఫోన్ ఉందన్న ఆలోచన కూడా చేయకుండా నీళ్లలోకి దూకి ఎంతో ధైర్యంతో ఆ వ్యక్తిని సురక్షితంగా బయటికి తీసుకొచ్చాడు. ప్రాణాలను లెక్కచేయకుండా సాహసం చేసి కాపాడిన మల్లేష్‌ను కౌకుంట్ల మండల ప్రజలు, యువకులు అభినందించారు.



వాగులో కొట్టుకుపోయిన యువకుడిని కాపాడిన మల్లేష్



వాగులో కొట్టుకుపోతున్న పాషా (ఫైల్)

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

- స్థానిక ప్రజలు నది తీరానికి వెళ్ళవద్దు : మంత్రి వాకిటి శ్రీహరి
- రాత్రివేళ వర్షంలో తడుస్తూ కృష్ణానది తీర ప్రాంతాన్ని పర్యవేక్షించిన మంత్రి

**కృష్ణ,సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** కృష్ణ వరద నీటిలో మునిగిన ప్రతి పంటకు ప్రభుత్వమే నష్టపరిహారాన్ని అందిస్తుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం సాయంత్రం మండల పరిధిలోని నది తీరా ప్రాంతాలైన వాసునగర్‌ను పర్యవేక్షించారు. ఆ గ్రామంలో చేరుకున్న నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా లోతట్టు గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఏ ఒక్కరిని ఇక్కడ వదలకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని అధికారులకు, పోలీసులకు సూచించారు. సుకుర్ లింగంపల్లి, ఐనాపూర్, కుసుమూర్తి, తంగడిగి గ్రామాలలో కృష్ణ భీమా నదుల వరద నీటిలో మునిగిన ప్రతి ఎకరాకు ప్రభుత్వమే నష్టపరిహారాన్ని అందిస్తుందని తెలిపారు. మండల అధికారులు ఎప్పటికప్పుడు నది ఉధృతిని పరిశీలించి ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఇది ఒక పంటను వదలకుండా నీట ముని గిన ప్రతి పంటను పంచనామ చేసి ప్రభుత్వానికి నివేదించాలని తెలిపారు.మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఎగువన ఉన్న నారాయణపూర్, సన్నటి డ్యాముల నుంచి నీరును వదులుతుండడంతో నది తీర ప్రాంతంలో వరద నీరు చేరిందని రెండు రోజుల్లోనే తగ్గే పరిస్థితులు ఉన్నాయని ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వరద బాధిత ప్రజలు, రైతులు ఉన్నారు.



నీట మునిగిన పంట పొలాలు



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి వాకిటి శ్రీహరి

## ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

### బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నామాజీ



అమ్మవారిని దర్శించుకుంటున్న బిజెపి నాయకులు

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని భక్తిని పెంపొందించాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సరాఫ్ బజార్ లో ప్రతిష్టించిన దుర్గా మాతకు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ ఉత్సవ సమితి,విహెచ్‌పి, భజరంగ్ దళ్,బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగురావు నామాజీ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలి అని అందరికీ సుఖ సంతోషాలు ప్రసాదించాలని కోరారు. కాగా ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు భక్తిని పెంపొందించాలని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షుడు భీంచందర్ గౌడ్, కార్యదర్శి మిర్చి వెంకటయ్య, మాజీ కార్యదర్శి రఘు రామయ్య గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజి, బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ కుమార్, విహెచ్‌పి నాయకులు ప్రవీణ్, భజరంగ్ దళ్ నాయకులు శ్రావణ్, సూర్యాకాంత్, చందు, సందీప్, మణి తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి కాలనీ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని 3వ వార్డు పరిధి సరస్వతి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను కలిసి వినతిపత్రం అందించారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు లేక ఇబ్బందులు పడుతున్నా మన్నారు. అలాగే సామూహిక అవసరాల కోసం అంగన్‌వాడి కేంద్రం, పార్క్, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్‌ను సరస్వతికాలనీలో పర్యటించి సమస్యల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేస్తానన్నారు. కాలనీ అధ్యక్షులు గోవింద్ గేరి లక్ష్మీకాంత్, జీ. వెంకట్రామిరెడ్డి,శివారెడ్డి,గుట్టమీది నారాయణ,తిరుపతయ్య,నారాయణ, గోపాల్, రామకృష్ణారెడ్డి, బుగ్గయ్యగౌడ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## సాక్షిగణపతి ఆలయంలో శ్రీసరస్వతీ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్ దంపతులు



సాక్షిగణపతి ఆలయంలో సరస్వతీదేవి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్ దంపతులు

**భూత్పూర్, సెప్టెంబర్ 29,ప్రభాతవార్త:** శరన్నవరాత్రల్లో భాగంగా భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్‌లో కొలువుదీరిన శ్రీసాక్షి గణపతి ఆలయంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.జ్ఞానసరస్వతిదేవి ఆలయంలో అమ్మవారు ఏడోరోజైన సోమవారం శ్రీసరస్వతీ దేవిగా దర్శనమిచ్చారు.సరస్వతీ అమ్మవారిని దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) ఆయన సతీమణి కవిత దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్‌నూరుల్ నజీబ్ ఎమ్మెల్యే దంపతులకు పూలబొకెను ఆందించి స్వాగతం పలికారు.ఎమ్మెల్యే దంపతులు కవిత–జీఎంఆర్‌లు విద్యార్థులకు నోటుపుస్తకాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మమ్మతో పాటు నాయకులు మశ్చేందర్,పవన్,కెంద్యాల రాజేశ్,ఆలయ ధర్మకర్త రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భూత్పూర్ బీసీకాలనీలో చెట్లు నాటిన బీజేపి రాష్ట్ర నేత సుదర్శన్‌రెడ్డి



భూత్పూర్ బీసీ కాలనీలో ఇంటింటికి చెట్లు పంపిణీ చేస్తున్న బీజేపీ రాష్ట్ర నేత సుదర్శన్‌రెడ్డి

**భూత్పూర్,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త :** దేశప్రధాని నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు వి సుదర్శన్‌రెడ్డి సోమవారం భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదోవార్డు బీసీ కాలనీలో ఇంటింటికి చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాని ఆశయం మేరకు స్వచ్ఛతా పరిశుభ్రతలో భాగంగా ఇంటింటికి చెట్లు పంపిణీ.నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు.చెట్లుంటే క్షేమం..లేకుంటే క్షామమన్న సిద్ధాంతంతో చెట్ల పెంపకాన్ని చేపట్టాలని కాలనీవాసులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు రవీందర్‌తో పాటు మండల పార్టీ అధ్యక్షుడు గూటం శ్రీను,ఐదిండ్ల శ్రీను,జిల్లా మైనార్టీమోర్చా అధ్యక్షుడు ఎండిఫారూక్‌తో పాటు నాయకులు గొడుగు అంజనేయులు,చీపుర్ల భీంసేన్,లిక్కి హరినాథ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి మాతకు పూజలు నిర్వహించిన భక్తులు



సరస్వతీ మాత అవతారంలో దర్శనమిస్తున్న అమ్మవారు

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారికి పూజిస్తే అష్టైశ్వర్యాలు కలుగుతాయని డా.రాజు గురుస్వామి అన్నారు. సోమవారం నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామంలోని ఈశ్వర్ మందిర్‌లో ప్రతిష్టించిన సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరూపాల చల్లని తల్లి దుర్గామాత నవరాత్రి ముస్తాబాద్‌లో భాగంగా సరస్వతి మాతకు భక్తి శ్రద్ధలతో దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నారుల చేత స్వామి అక్షరాభ్యాసాన్ని చేపట్టారు. అనంతరం భక్తులను ఉద్దేశించి డా.రాజ్‌కుమార్ గురుస్వామి మాట్లాడుతూ అమ్మవారి నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజిస్తే అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో జీవితాన్ని సుఖసంతోషాలతో ఉంటారని అన్నారు. ప్రతినిత్యం అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని ఆయన తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు చిన్నారులు మూలా నక్షత్రం సందర్భంగా 108 మంది చిన్నారులకు నోటుబుక్కులు, పెన్నులు ఇవ్వడం జరిగింది.

## భక్తులకు అన్నదానం

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** దసరా పండుగ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం నారాయణపేట పట్టణం అశోక్‌నగర్‌లోఅమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అమ్మవారి విగ్రహం ఏర్పాటు అన్నదాన కార్యక్రమానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజకుమార్ రెడ్డి ఖర్చుల నిమిత్తం రూ.30 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఉన్నారు.

## ఆర్టిఐ దరఖాస్తుల సమాచారం ఇవ్వడం అధికారుల బాధ్యత



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

**గద్వాల టౌన్ సెప్టెంబర్ 29,ప్రభాతవార్త:** సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం పౌరులు ఆయా శాఖల నిర్దేశిత సమాచారం నిబంధనల ప్రకారం అడిగినప్పుడు నిర్ణీత సమయంలో ఇవ్వడం సంబంధిత అధికారులబాధ్యత అని అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ (రెవెన్యూ) అన్నారు. సమాచార హక్కు చట్టం కమి షన్ ఆదేశాల మేరకు సోమవారం గద్వాల ఐడిఓసిలోని అదనపు కలెక్టర్ చాంబర్లో జిల్లా స్థాయి అప్పిలేట్ అథారిటీ, పబ్లిక్ ఇన్ఫర్మే షన్ అధికారులతో ఆర్టిఐ దరఖాస్తుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆయా శాఖల అధికారులను దరఖాస్తుదారులు ఆర్టిఐ ప్రకారం సమాచారం అడిగినప్పుడు నిబంధనల ప్రకారం తమ వద్ద ఉన్న సమాచారాన్ని కచ్చితంగా ఇవ్వాలన్నారు. ఇదివరకు ప్రతి మూడు నెలలకుఒకసారి సమీక్ష నిర్వహించే వాళ్ళమని,ఇకపై ప్రతి నెల సమావేశం ఉంటుందన్నారు. ప్రతినెల ఆయా శాఖలకు ఆర్టిఐ దరఖాస్తులు ఎన్ని వచ్చాయి, ఎన్నింటికి సమాచారం ఇచ్చా రు. అప్పిలేటి స్థాయిలో ఎన్ని ఉన్నాయో సమాచార కమిషనరేట్కు వివరాలు పంపించాల్సి ఉంటుందన్నారు. ఏదైనా శాఖలో పౌర సమాచార అధికారి, సహాయ అధికారి, అప్పిలేటు అధికారుల బదిలీలు జరిగినప్పుడు ప్రస్తుతం పనిచేస్తున్న అధికారుల పేర్లు, ఫోన్ నెంబర్లు తప్పులు లేకుండా బోర్డులో రాసి ఉంచాలన్నారు. ఈసమావేశంలోఏవో భూపాల్‌రెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్లుగా నిలిచిపోయిన టాయిలెట్స్ పనులు పూర్తి చేయాలి

### మాజీ హైస్కూల్ విద్యా కమిటీ విద్యావేత్త మహేష్‌గౌడ్

**ఊట్కూర్, సెప్టెంబరు29 ప్రభాతవార్త:** ఊట్కూరు మండల పరిధిలోని బిజ్వార్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థుల కోసం నిర్మిస్తున్న టాయిలెట్లు తక్షణమే పూర్తి చేయాలని హైస్కూల్ విద్యా కమిటీ మాజీ విద్యావేత్త మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన పాఠశాలను సందర్శించి, సుమారు రూ.35 లక్షల వ్యయంతో నిర్మాణంలో ఉన్న టాయిలెట్స్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల క్రితం ప్రారంభించిన మరుగుదొడ్ల నిర్మాణం ఇప్పటికీ పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణ గుత్తేదారులను ప్రశ్నించగా బిల్లులు పూర్తిగా విడుదల కాకపోవడంతో పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. ఈ సమస్యపై రెండు నెలల క్రితం గ్రామానికి విచ్చేసిన మంత్రి వాకిటి శ్రీహరికి వినతిపత్రం సమర్పించామని, మంత్రి ఎంపీడీవోను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని తెలిపారు. మంత్రి ఆదేశాలంటే అధికారులకు అలసత్వమా, లేక ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యమా? అని ఆయన ప్రశ్నించారు. విద్యార్థినీ, విద్యార్థుల ఇబ్బందులనుదృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని గుత్తేదారులకు నిధులు విడుదల చేయించి, టాయిలెట్ పనులను పూర్తి చేయాలని మహేష్‌గౌడ్ డిమాండ్ చేశారు.

## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలి

### టిపిఎమ్‌డబ్ల్యూయు రాష్ట్ర సహాయ కార్యదర్శి యస్.కిరణ్



కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించడానికి వెళ్లిన నాయకులు

**నారాయణపేటటౌన్, సెప్టెంబరు29 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ టియుసిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ రంగంలో సుమారు 65 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి మూడు కేటగిరిల వారీగా వేతనాలు చెల్లిస్తున్నారు. కేటగిరి 1 రూ. 15,600/ , కేటగిరి॥ రూ. 19,500/, కేటగిరి॥। రూ.22,750/ వేతనాలు ఇస్తున్నారు. నేటి నిత్యావసర సరుకుల ధరలు చూస్తే ప్రభుత్వం ఇచ్చే వేతనం సరిపోవడం లేదు. కుటుంబ భారాన్ని మోయడం కష్టతరం అవుతున్నది. అనారోగ్యాలు సంభవించినప్పుడు విద్యార్థులకు ఫీజులు చెల్లించే సమయంలోఅప్పులు చేసుకొని ఫీజులు కట్టాల్సిన పరిస్థితి దాపురించింది అన్నారు. జీవితం అంతా అప్పుల భారంతో జీవిస్తున్నారు. మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాల్సిన అవసరం వుంది. ఆంధ్ర రాష్ట్రంలో కేటగిరి రూ.18,500/ నుండి రూ.24,500/ లు వరకు చెల్లిస్తున్నారు.ఆ రకంగా తెలంగాణాలో కూడా వేతనాలు పెంచాల్సిన అవసరం వుంది.మున్సిపల్ పనిచేస్తున్న కార్మికులకు ఈఎస్‌ఐ కార్డులు చాలా మున్సిపాలిటీలలో లేవు. అనారోగ్యాలు వచ్చినప్పుడు ప్రైవేటు హాస్పటల్స్లో డబ్బులు చెల్లించి వైద్యం చేసుకునే స్థితి వున్నది అన్నారు. వెంటనే ఈఎస్‌ఐ కార్డులు ఇవ్వాలి. సరౌరానికి వర్కర్ షేర్ రూ.1,500 కట్ చేసినా ప్రయోజనం లేకుండా వున్నది. 2011 జనాభా పద్ధతి ప్రకారం 500 మంది జనాభాకు 1వర్కర్ను నియమించుకున్నారు. 2025 సంవత్సరానికి జనాభా పెరిగింది. మున్సిపల్ కార్మికులపై పనిభారం విపరీతంగా పెరిగిపోయింది. 2025 జనాభా ప్రాతిపదికన సిబ్బందిని నియమించాలి. కార్మికుల పని భారం తగ్గించాలి. మేడే కానుక కొన్ని మున్సిపాలిటీలలో అమలు కావడం లేదు.అమలు చేయాలి.నూతనంగా అప్గ్రేడ్ అయిన మున్సిపాలిటీలలో 5 నెలలుగా వేతనాలు చెల్లించడం లేదు. శానిటేషన్ వర్కర్స్ సబ్బులు, నూనెలు,గౌజులు,ఆప్రాన్స్, షూస్లు సంవత్సరాలు గడిచినా ఇవ్వడం లేదు. వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి రాము, బి.నరసింహ, ఎదురింటి నరసింహ, కొలిమి రాములు ఉన్నారు.

## ఇబ్బందులు ఉన్న వారిని ఎన్నికల విధుల్లో నుంచి మినహాయించాలి

### పిఆర్‌టియు టీఎస్ జిల్లా అధ్యక్షుడు వై.జనార్ధన్‌రెడ్డి



కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇబ్బందులు ఉన్న ఉపాధ్యాయులను విధుల్లో మినహాయించాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు వై.జనార్ధన్ రెడ్డి జిల్లా కలెక్టర్‌ను కోరారు. సోమవారం పిఆర్‌టియూ టీఎస్ నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కార్యాలయంలోని ప్రజావాణి హాలులో కలిసి వినతి పత్రం సమర్పించారు. స్థానిక సంస్థల ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి తగిన వసతులు కల్పించాలని, అదేవిధంగా పలువురిని విధుల నుంచి మినహాయించాలని కోరారు.ముఖ్యంగా గర్భిణీ ఉపాధ్యాయునిలు, చంటి పిల్లల ఉపాధ్యాయునిలు, దీర్ఘకాలికవ్యాధి కలిగిన వారిని,రిటైర్మెంట్ రిటైర్మెంట్ ఆరు నెలలు కలిగిన వారిని, ఇంటిలో వయోవృద్ధులు ఉన్న వారిని, దీర్ఘకాలిక సెలవులో ఉన్న వారిని, దివ్యంగా ఉపాధ్యాయులను విధుల నుండి మినహాయించాలని కోరారు. అదే విధంగా ఎన్నికలు సజావుగా జరగడానికి తమ వంతుగా సహకరిస్తామని జిల్లా కలెక్టర్‌కు తెలియజేశారు. ఎన్నికల షెడ్యూలు విడుదలైనప్పటికీ దసరా పండుగను పురస్కరించుకొని శిక్షణలను పండుగ తర్వాత నిర్వహించాలని రాబోయే రెండు రోజులలో ఎలాంటి శిక్షణలు నిర్వహించకూడదని పిఆర్‌టియుటిఎస్ పక్షానజిల్లా కలెక్టర్‌కువినతి పత్రం అందజేశారు.నారాయణపేట మండల శాఖ అధ్యక్షులు ఎం.రఘువీర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయాలి



వేతనాలు విడుదల చేయాలని వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**నారాయణ పేట, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** నారాయణపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికుల వేతన బడ్జెట్ విడుదల కాకపోవడం శోచనీయమని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ నుండి నాలుగు నెలల వేతన బడ్జెట్ ప్రభుత్వం విడుదల చేసినప్పటికీ నారాయణపేట ఆసుపత్రికి కేటాయింపులు చేయకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దసరా పండుగ పూట కార్మికులు పస్తులు ఉండకుండా వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సోమవారం నాడు కార్మికులు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా. సంపత్ కుమార్ సింగ్ కి వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ బడ్జెట్ కింద పనిచేస్తున్న 21 మంది కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు రాలేదని జిల్లా కలెక్టర్ మానవతా దృక్పథంతో తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు కార్మికులపై పని భారం అధికమైందని ఆసుపత్రి పడకల సామర్థ్యానికి అనుగుణంగా సిబ్బంది పెంచాలని యూనియన్ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నేత ఎస్.సంతోష్, కార్మికులు లక్ష్మన్న, ప్రవీణ్, రాములు, కవిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీభక్త మార్కండేయ ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు


**ఉప్పునుంతల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఎనిమిదవ రోజు అమ్మవారు సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ భక్త మార్కండేయ ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్ దంపతులను ఘనంగా సన్మానించారు. మహిళలు అమ్మవారికి వడిబియ్యం పోశారు. అనంతరం బతుకమ్మలు వేసి సంబరాలు జరుపుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ అధ్యక్షులు వనం పర్వతాలు, పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట కిషోర్, మహిళా సంఘం అధ్యక్షురాలు శకుంతల, ధనరాజ్, రాములు, వేణు, నారాయణ, నరసింహ, గీత, హైమావతి, కళ్యాణి, ప్రశాంతి, రాజేశ్వరిలు పాల్గొన్నారు.

## గోశాలలో పశువైద్య ఆరోగ్య శిబిరం

**ఊట్కూర్, సెప్టెంబరు29 ప్రభాతవార్త:** ఊట్కూరు మండల పరిధిలోని బిజ్వార్ గ్రామ శ్రీ అంబాత్రాయ క్షేత్రంలోని శబలామాత గోశాలలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. సాయి వరుణ్ మాట్లాడుతూ పశువులలో తరచుగా ఎదురయ్యే వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. గోవులకు ఏది పడితే అది తినిపించడం వల్ల జీర్ణక్రియ సమస్యలు ఏర్పడి, మృత్యువుకు దారితీసే ప్రమాదం ఉంటుందని తెలిపారు. గోవులకు ఎండుగడ్డి, పచ్చగడ్డి మాత్రమే ఇవ్వడం మంచిదని సూచించారు.వైద్య ఆరోగ్య శిబిరాన్ని శ్రీ ఆదిత్య పర శ్రీస్వామీజీ పరిశీలించి,డా.సాయి వరుణ్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో పశుగణన సహాయకులు శివప్రసాద్, ఆంజనేయులు, కార్యాలయసబార్డినేట్ రాఘవరెడ్డి పాల్గొన్నారు.



ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన శ్రీ ఆదిత్య పర శ్రీ స్వామీజీ



వీధి లైట్లను అందజేస్తున్న దృశ్యం

## గ్రామ అభివృద్ధి కోసం వీధిలైట్లు అందజేత

**వెల్దండ, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలో దసరా పండుగను పురస్కరించుకొని సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ తన సొంతంగా రూ.1లక్ష వెచ్చించి వీధిలైట్లను కొనుగోలు చేసి సోమవారం వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా సంజీవ్ యాదవ్ చేతులమీదుగా పంచాయతీ కార్యదర్శి గిరికి మట్ట వెంకటయ్యగౌడ్ అందించారు. ఈ సందర్భంగా యెన్నం భూపతిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని మౌలిక వసతుల సదుపాయం కోసం వీధి లైట్లు అందజేయడం ఎంతో అభినందనీయమని వెంకటయ్యగౌడ్‌ను అభినందించారు. ఇటువంటి సామాజిక సేవకార్యక్రమాల ద్వారానే ఎంతో తృప్తినిస్తుందన్నారు.కార్యక్రమంలో ఎండి రషీద్, అలీ, నాగేశ్వర్‌గౌడ్, పుల్లయ్య, నారాయణ, పురుషోత్తంచారి, కిష్టాల్,భరత్ గౌడ్‌తో పాటు ఉన్నారు.

## ఉప్పునుంతల మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు

**ఉప్పునుంతల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియ దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తోంది. 2025,26 సంవత్సరానికి గాను గ్రామ పంచాయతీ , ఎంపిటిసి, జెడ్పిటిసి,27 గ్రామ పంచాయతీల వారిగా వార్డు సభ్యుల రిజర్వేషన్ జాబితా అధికారికంగా విడుదలైంది. జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి తుది జాబితాను ప్రకటించారు. ఎంపీపీ ఎస్సీ (జనరల్) జెడ్పిటిసి ఎస్సి (మహిళ) కాగా 10 ఎంపీటీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేశారు.ఉప్పునుంతల1 ఎస్సీ (జనరల్), ఉప్పునుంతల 2(జనరల్), మర్రిపల్లి బిసి (జనరల్), మామిళ్ళపల్లి (జరనల్), జప్తి సదగోడు ఎస్సీ (మహిళ), కంసానిపల్లి బీసీ (జనరల్),తాడురు (జనరల్), వెల్టూరు బిసి (మహిళా), పెనిమిళ్ళ బిసి (మహిళా), పిరట్వాన్ పల్లి ఎస్టి (జనరల్) కు కేటాయించారు.గ్రామపంచాయతీల వారీగా రిజర్వేషన్లు మండలంలోని 27 గ్రామ పంచాయతీలకు గాను రిజర్వేషన్లు ప్రకటించారు. గ్రామపంచాయతీ సర్పంచుల రిజర్వేషన్లు ఈ విధంగా ప్రకటించారు.అయ్యవారిపల్లి (జనరల్), దాసర్లపల్లి బిసి (మహిళా),దేవదారికుంట తండా జనరల్ (మహిళా), ఇరట్వాన్ పల్లి ఎస్టి (మహిళ),గువ్వలోనిపల్లి బిసి (మహిళా),కంసానిపల్లి (జనరల్), కొరటికల్ ఎస్సీ (మహిళ) లత్తిపూర్ ఎస్టీ (జనరల్) లక్ష్మాపూర్ (పిజి) ఎస్సీ (మహిళా),మామిళ్ళపల్లి బిసి (జనరల్), మర్రిపల్లి బిసి (జనరల్), మొల్గర బిసి (మహిళా), పెద్దాపూర్ బిసి (జనరల్), పెనిమెళ్ళ మహిళా (జనరల్),పిరట్వాన్ పల్లి బిసి(మహిళా),పూర్యతాండ,(జనరల్),రాయిచెడ్( జనరల్), తాడూర్ ఎస్సీ (జనరల్),తిప్పాపూర్ (జనరల్),తిరుమలాపూర్ ఎస్సీ (జనరల్),ఉప్పునుంతల ఎస్సీ (జనరల్), ఉప్పరిపల్లి బిసి (మహిళా),వెల్టూర్‌బిసి (జనరల్),జప్తి సదగోడుఎస్సీ (మహిళ), సీబీతండాఎస్టి(మహిళా),కంసానిపల్లితండాఎస్టీ(మహిళ), సూర్యతండా ఎస్టీ(జనరల్),మహిళలకు ప్రాధాన్యంఇస్తూ దాదాపు సగం స్థానాలు కేటాయించారు. వెనుకబడిన వర్గాలు, షెడ్యూల్డ్ కులాలు ,షెడ్యూల్డ్‌తెగలవారికి అధికశాతం రిజర్వేషన్లు ప్రకటించారు.

## ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికైన అరవింద్ కుమార్‌రెడ్డి

**శ్రీరంగాపూర్, సెప్టెంబరు29 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని జానంపేట గ్రామానికి చెందిన గౌని వెంకటేశ్వర్‌రెడ్డి, లలితదంపతుల కుమారుడైన అరవిందు కుమార్ రెడ్డి తాజాగా వెలువడిన గ్రూప్2 ఫలితాల్లో ఎక్సైజ్ ఎస్సైగా ఎంపికయ్యారు. ప్రస్తుతం అరవింద్ రెడ్డి వీపనగండ్ల మండలం తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం చేస్తున్నాడు. అరవింద్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగంలో నిజాయితీగా పని చేయడమే నా లక్ష్యమని పేర్కొన్నారు. అమ్మానాన్నలు, అన్న, అక్క బావల సహకారంతో అనుకున్న లక్ష్యం సాధించానని తెలిపారు.అరవింద్ కుమార్‌రెడ్డి గ్రూప్2 ఉద్యోగం సాధించడం పట్ల తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు స్నేహితులు గ్రామవాసులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## రిజర్వేషన్ కేటాయింపులో బీసీలకు అన్యాయం

**వెల్దండ, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం జరిగిందని బిసి నాయకులు గండికోట రాజు ఆవేదన వ్యక్తం చేస్తూ సోమవారం జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయంలో ఏవో చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూఎస్టీలకు 13 గ్రామపంచాయతీలు, ఎస్సీలకు 5 బీసీలకు 8 జనరల్ కేటగిరీల్లో 6 గ్రామ పంచాయతీలు కేటాయించారని స్థానిక ఎన్నికలలో బీసీల కొరకు జీవో నెంబర్ 9 తెచ్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో తీసుకొచ్చారన్నారు. రిజర్వేషన్లు మండల ప్రాదిపాదికన ఎంపీడీఓ డిఆర్డిఓ సమక్షంలో రిజర్వేషన్లు కేటాయించారని, ప్రభుత్వ నిర్ణయాలను ఇష్టానుసారంగా అధికారులు కేటాయించారని క్షుణ్ణంగా పరిశీలించి బీసీలకు న్యాయం చేయాలని కోరారు.

## సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**ఉప్పునుంతల, సెప్టెంబరు29 ప్రభాతవార్త:** దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా 8 రోజైన సోమవారం సరస్వతి దేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు. మండలంలో గ్రామాలలో ఏర్పాటు చేసిన మండపాలలో ప్రతిష్టించిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల శివాలయం, కోట బురుజు, బీసీ కాలనీ, మర్రి పల్లి మార్గంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివాలయం, బిసి కాలనీలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అదే విధంగా కాంసానిపల్లి,వెల్టూర్, పెనిమిళ్ళ,లక్ష్మాపూర్, మామిళ్ళపల్లి, తాడురు, కొరటికల్లు తదితర గ్రామాలలో ఘనంగా దుర్గామాత పూజలునిర్వహించారు.ఉప్పునుంతల ఆసుపత్రి ఆవరణలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. వివిధ పూల తో బొబ్బెమ్మలను పేర్చి బతుకమ్మ ఆడారు. ఈ సంబరాల్లో వైద్య అధికారిణి డా. స్వప్న, హోమియోపతి డా. శివలీల, హెల్త్ సూపర్‌వైజర్ ప్రభావతి, వైద్య సిబ్బంది ఉపత్, ఫార్మాసిస్టు కుమార చారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**నవాబ్‌పేట, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ వేడుకలు అని డా. శ్రవణ్ కుమార్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నవాబుపేట ఆధ్వర్యంలో అరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు ఆట పాటలతో ఆడి బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. హుషారుగా పాటలు పాడుతూఆటపాటలతో సంబరాలు చేసుకోవడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, డాక్టర్లు సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**ఉప్పునుంతల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ జిల్లా బల్మూరు మండలం రామాజీపల్లి గ్రామానికి చెందిన సురగి లక్ష్మయ్య అనే ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుడు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా అచ్చంపేట డివిజన్ తెలంగాణ ప్రైవేట్‌టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో మృతుడు సురిగి లక్ష్మయ్య కుటుంబానికి రూ.33,500లు ఆర్థిక సహాయం అందజేసినట్లు జిల్లా ప్రైవేటు పాఠశాల అధ్యక్షుడు భాస్కర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ కురుమయ్య, వైస్ ప్రెసిడెంట్‌రాజు,ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, సభ్యులు క్రాంతికుమార్, రామస్వామి, ప్రభాకర్, శ్రీనయ్య పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**నారాయణ పేట, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి అమ్మిరెడ్డి పల్లి గ్రామాలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. అప్పక్‌పల్లిలో పూర్తయిన ఒకఇంటిని సందర్శించి లబ్ధిదారురాలిని అభినం దించారు గ్రామానికి మంజూరైన 50 ఇండ్లలో 16 ఇండ్లు రూఫ్ లెవల్ స్లాబ్ లెంటల్ లెవల్ వరకు వచ్చాయని మిగతా 34 మంది లబ్ధిదారులు ఇంకా పనులు ప్రారంభించలేదని హౌసింగ్ పీడీ శంకర్ నాయక్ వివరించారు. త్వరలోనే వారిని కూడా ప్రోత్సహించి పనులు ప్రారంభిం చేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే అమ్మిరెడ్డిపల్లిలో మంజూరైన 15 ఇండ్ల నిర్మాణాలు బేస్‌మెంట్ స్థాయిలో కొనసాగుతున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుదర్శన్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## భజన కీర్తనలతో ఆధ్యాత్మిక శోభ

**చిన్న చింతకుంట, సెప్టెంబరు 29 ప్రభాత వార్త:** మండలంలో దేవీ శరన్నవరాత్రి ఉత్స వాలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో దుర్గ మాత ఉత్స వాలలో మహిళలు బతుకమ్మలతో బొడ్డెమ్మ లు వేస్తూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతినిత్యం అమ్మవారు ఆయా అవతారాలతో భక్తులకు దర్శనమి స్తున్నారు ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కురుమూర్తి



భజన కీర్తనలు ఆలపిస్తున్న భజన బృందాలు

గ్రామంలో ఉమ్మడి జిల్లా భజన పోటీల్లో సోమవారం ప్రారంభమయ్యాయి. శ్రీ వీరాంజనేయ భజన మండలి ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లా భజన పోటీలకు జిల్లా నుంచి 25 భజన బృందాలు పేర్లు నమోదు చేసుకున్నారని నిర్వాహకులు తెలిపారు. ఒక్కొక్క జట్టు భక్తి కీర్తనలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఉత్సవాల సందర్భంగా నిర్వాహకులు ఆధ్యాత్మికత ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడంపై భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ మధ్యకాలంలో ఆయా మండపాల వద్ద రికార్డు పాటలకు నృత్యాలు చేస్తూ యువత కేరింతలు కొట్టడం సరైనది కాదని ఆధ్యాత్మికత ఉట్టిపడేలా కార్యక్రమాలను చేపట్టడం వల్ల భవిష్యత్తు తరాలకు మన సంస్కృతి సాంప్రదాయాలను ఆచరించేలా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని భక్త బృందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఉమ్మడి జిల్లా భజన పోటీలలో గెలుపొందిన భజన బృందానికి నగదు బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు శ్రీ సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. దుర్గామాత ఉత్సవాల సందర్భంగా నిర్వాకులు భక్తులకు అన్నదానం చేస్తున్నారు.

## ప్రజావాణికి 46 ఫిర్యాదులు

**గద్వాల టౌన్ సెప్టెంబర్29, ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 46 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను సంబంధిత అధికారులకు



ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పీఎం సహాయనిధికి విరాళం

**గద్వాల టౌన్ సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయులు లక్ష్మీకాంతరెడ్డి సామాజిక బాధ్యతగా ప్రధానమంత్రి సహాయనిధికి విరాళం అందజేయడం అభినందనీయమని అదనపు కలెక్టర్‌లక్ష్మీనారాయణ అన్నారు. సోమ వారం గద్వాల ఐడిఓసి సమావేశ మంది రంలో వడ్డేపల్లి మండలం కోయిల దిన్నె గ్రామానికి చెందిన రైతు, విశ్రాంత ఉపాధ్యా యుడు గోరంట్ల లక్ష్మీకాంతరెడ్డి పీఎం



అదనపు కలెక్టర్‌కు విరాళం పత్రాన్ని అందజేస్తున్న విశ్రాంత ఉద్యోగి లక్ష్మీకాంతరెడ్డి

సహాయనిధికి రూ.లక్ష విరాళంగా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో అదనపు కలెక్టర్‌కు అందజేశారు. లక్ష్మీకాంత రెడ్డి ఇది వరకు కూడా తనకు రైతు భరోసా ద్వారా వచ్చిన డబ్బులను పలుమార్లు సీఎం సహాయనిధికి ఇచ్చినట్లు పేర్కొన్నారు. రెండు నెలలుగా దేశంలోని పలు రాష్ట్రాల్లో వరద బీభత్సంతో తీవ్రంగా నష్టపోయిన ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నందున తన వంతుగా సహకారం అందించినట్లు ఆయన పేర్కొన్నారు.

## సరస్వతీ దేవిగా పర్వతాపూర్ మైసమ్మ

### హోమంలో పాల్గొన్న దుష్యంత్‌రెడ్డి

**నవాబుపేట, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** శరన్నవరాత్రుల సందర్భంగాపర్వతాపూర్ మైసమ్మ సోమవారం సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే అమ్మవారి దుర్గ హోమంలో మాజీ డిసిసి జిల్లా అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారి ఆశీస్సు లు తీసుకొని దుర్గ హోమంలో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, ఈవో



నరసింహులు ధర్మకర్త మండల సభ్యులు, నవాబుపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామ చంద్రయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ లింగం, వాసు యాదవ్, కొండల్ రవీందర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, బంగ్లారవి, నవాజ్ రెడ్డి వివిధ మండల కాంగ్రెసు కార్యకర్తలు, ఏ.నారాయణరెడ్డి , ఎండి మైనోద్దీన్, కట్ట వీరాంజనేయులు, గడ్డమీది చిన్న నరసింహులు, టి.రాజు, కమ్మరి శీను, బక్క బాలయ్య,పాశంగోపాల్,పాశం కృష్ణయ్య, పాశంనరేందర్, మురుగని మాధవులు, జడ్డి వెంకటేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## బాలిక మృతిపై విచారణ చేపట్టిన వైద్యాధికారులు

**పెబ్బేరు. సెప్టెంబర్29 ప్రభాతవార్త:**ఆదివారం పట్టణంలోని జననీ హాస్పిటల్ లో ఐదు సంవత్సరాల చిన్నారి కడుపునొప్పితో మృతి చెందిన సంఘటన సోమవారం వార్తా పత్రికల్లో రావడం జరిగింది. దానికి స్పందించిన అధికారులు ఆసుపత్రి పై విచారణ చేపట్టారు. బాలిక మృతి గురించి జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాసులు సోమవారం విచారణ చేశారు. మొదట జనని హాస్పిటల్లో డాక్టరుతో మాట్లాడి రిపోర్టులు, ఎక్స్‌రేలు, ఓపి, తదితర వివరాలను పరిశీలించారు. అనంతరం వీపనగండ్ల మండలం గోవర్ధనగిరి గ్రామానికి వెళ్లి బాలిక ఇంటిని పరిశీలించి బాలిక తల్లిదండ్రులతో మాట్లాడారు. పాపకు కడుపు నొప్పి ఎన్నిరోజుల నుంచి ఉంది. తదితర వివరాలపై ఆరా తీశారు.



హాస్పిటల్లో విచారణ చేస్తున్న వైద్యాధికారి శ్రీనివాసులు

## నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి..

- కొత్త ప్రాజెక్టులు, శంకుస్థాపనలు నిలిపివేత
- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- నియమావళి కఠినంగా అమలు చేయాలి
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో నాగర్‌కర్నూల్ జిల్లాలో తక్షణమే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అథారిటీగా వ్యవహరిస్తున్న కలెక్టర్ బాదావత్‌సంతోష్ సోమవారంఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారంఅధికారికంగా షెడ్యూల్ విడుదల చేసింది. దీంతో పాటు జిల్లా వ్యాప్తంగా తక్షణమే కోడ్ అమల్లోకి వచ్చిందని. సాధారణంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఎన్నికల ప్రకటన జరిగిన రోజునుంచే అమల్లోకి వస్తుందని, మరియు ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు కొనసాగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున కోడ్‌ను ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో పారదర్శకత, నిష్పాక్షికత అత్యవసరమని అధికారులకు, కొత్త ప్రాజెక్టులు, మంజూరులు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఏవీ ఈ కాలంలో జరగరాదు. ప్రభుత్వ నిధుల వినియోగం లేదా అధికారిక వేదికలపై రాజకీయ ప్రసంగాలు జరగకూడదని కలెక్టర్ తెలిపారు. నాల్గవ తరగతి ఉద్యోగుల నుండి జిల్లా కలెక్టర్ వరకు, కాంట్రాక్టు సిబ్బంది సహా ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం మాత్రమే పని చేయాలని, ఎటువంటి పరిస్థితుల్లోనూ రాజకీయ నాయకులతో కార్య క్రమాల్లో



జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్

పాల్గొనరాదన్నారు. ఎవరైనాపార్టీ ర్యాలీల్లో, ప్రచారంలో, రాజకీయ కార్య కలాపాల్లో పాల్గొంటే అది కోడ్ ఉల్లంఘన కింద పరిగణించబడుతుందన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ బాదావత్ సంతోష్ హెచ్చ రించారు.కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే జిల్లాలో కనిపిస్తున్న ప్రచార పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, గోడ రాతలు తొలగించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలుజారీ చేశారు. రాజకీయ పార్టీలు నిబంధనలను ఉల్లంఘిస్తే ఎన్నికల నియమావళి కింద కేసులు నమోదు చేస్తా మని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు ద్వారా ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసే వాతావరణం ఏర్పడుతుందని, ఎటువంటి ఒత్తిడులు లేకుండా ప్రతి ఓటరుతన హక్కును వినియో గించుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకుఅన్ని అధికార యంత్రాంగం ఇప్పుడు ఎన్నికల కమిషన్ పరిధిలో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ప్రజలకు అందించే సేవలు మాత్రం ఆగకూడదని, కానీ అవి రాజకీయ ముద్రలేకుండాపూర్తిగానిష్పాక్షికంగా ఉండాలనికలెక్టర్ ఆదేశించారు.

## ఆర్యవైశ్యులకు దాన ధర్మాలు చేయడం పుట్టకతో పెట్టిన వెన్నలాంటిది

### -కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**కల్వకుర్తి, సెప్టెంబర్29 ప్రభాతవార్త:** ఆర్యవైశ్యులకు దాన ధర్మాలు చేయడం పుట్టకతో పెట్టిన వెన్న లాంటిదని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రోత్సవాల్లు అంగరంగా వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. 8వ రోజు సరస్వతీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు...ఉదయం సుప్రభాత సేవ అభిషేకాలు దంపతలచేకుంకు మార్చన, అమ్మవారికి వడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ పురపాలక సంఘం ఛైర్మన్‌లు ఎడ్మ సత్యం, రాచోటి శ్రీశైలంలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని దేవాలయం ఛైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు,ఉత్సవ కమిటీ అధ్య క్షుడు గందె రవి ఉత్సవ కమిటీ సభ్యులు శాలువా మెమెంటో తో సన్మానం చేశారు. ఈ సందర్భంగా జైపాల్‌యాదవ్, ఫుడ్ కమి షన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు దాన ధర్మాలు చేయడం పుట్టుకతో నేర్చుకున్నారని, ప్రతి సంవత్సరంవైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమన్నారు. జైపాల్‌యాదవ్, ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోవర్ధన్, విజయ్‌గౌడ్,



సరస్వతి దేవీ అలంకరణలో అమ్మవారు



మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ సతీమణిగీతారెడ్డి దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి పట్టువస్త్రాలు వారి కుటుంబ సభ్యుల ద్వారా పంపించడం జరిగింది అని దేవాలయం ఛైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం పెద్ద మంగళ హారతి భక్తులకు దాతల సహకారంతో అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు దేవాలయం ఛైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, ఉత్సవ కమిటీ సలహాదారు వాస శేఖర్, కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్లరేవంత్, దాచేపల్లి నితిన్, కోశాధికా రిలు పోల గిరిబాబు, సంబతరుణ్, పెద్ద సంఖ్యలో మహిలలు పాల్గొని అమ్మవారికి వడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వాతంత్రానికి ముందే లంబాడీలు గిరిజనులుగా గుర్తింపు

**బంజారా రిజర్వేషన్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో**

**పేట జిల్లా కేంద్రంలో లంబాడీల ఆత్మగౌరవ శాంతి ర్యాలీ**

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు29 ప్రభాతవార్త :** సింధు నాగరికతకు ముందే లంబాడీలు గిరిజనులుగా గుర్తింపబడ్డారని లంబాడీల హక్కుల సాధన కోసం సమిష్టిగా కృషి చేద్దామని పలువురు నాయకులు అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం బంజారా రిజర్వేషన్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో లంబాడీల ఆత్మగౌరవ శాంతి ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సుభాష్ రోడ్ వారంబావి నుంచి సిటిజన్ క్లబ్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ లంబాడిలను గిరిజన జాబితా నుండి తొలగించాలని ప్రయత్నాలు చేస్తున్న ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి చేర్చుకోవడం ఏమిటని ప్రశ్నించారు. 1871లో బ్రిటిష్ పాలకులు బంజారాలను క్రిమినల్ ట్రైబ్స్ జాబితాలో చేర్చారని తెలిపారు. 1931, 1941లో నిజాం రాజులు చేపట్టిన కులగణనలో బంజారా లంబాడిలను గిరిజనుల పట్టికలో చూపించారన్నారు.1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పుడుఆంధ్రప్రాంతంలోని లంబాడిలు, సుగాలీలను భారత పార్లమెంట్ ఉభయ సభల ఆమోదంతో షెడ్యూల్ క్యాస్ట్ అండ్‌ద షెడ్యూల్ ట్రైబ్స్ లిస్ట్ ఆర్డర్ 1956 ప్రకారం గిరిజనులుగా గుర్తింపు పొంది గిరిజన జాబితాలో సీరియల్ నెంబర్ 19గా చేర్చాబడ్డారనీ కానీ తెలంగాణ ప్రాంతానికి చెందిన గిరిజన



ఆత్మగౌరవ శాంతి ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

లంబాడిలను సుమారు 25 సంవత్సరాలుగా గిరిజన జాబితాలో చేర్చకుండా అప్పటి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గత శాసన సభ ఎన్నికల్లో లంబాడిల ఓట్లతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చెప్పాదన్నారు. 2017 లో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ప్రాంతంలో హింసత్మక ఘటనకు పాల్పడిన సోయం బాబురావు, తెల్లం వెంకట్రావులను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకున్నారని వీరిద్దరూ లంబాడిలను గిరిజన జాబితా నుండి తొలగించాలని రిట్‌పిటిషన్ దాఖాలు చేశారని ఇది లంబాడల ఆత్మగౌరవానికి పూర్తిగా వ్యతిరేకమన్నారు. ఈ అంశంపై టిఆర్ఎస్ బిజెపినాయకులు తమవైఖరిని స్పష్టం చేయాల న్నారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు నానవత్ రాజునాయక్, వాల్యానాయక్, ప్రొ॥ సీతారాం నాయక్, క్రాంతి నాయక్, కిష్ట్యా నాయక్,లక్ష్మన్ నాయక్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భూత్పూర్ దుర్గామాత సన్నిధిలో అఖండ భజనలు..హోమాలు

### -సరస్వతీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

**భూత్పూర్,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త :** శరన్నవరాత్రుల వేడుకలు భూత్పూర్‌లో ఘనంగా జరుగుతున్నాయి.ఏడో రోజు అమ్మవారు శ్రీసరస్వతీదేవిగా దర్శనమిచ్చారు.భూత్పూర్ మండలంలోని పోతులమడుగు,మద్దిగట్ల,పాతమొల్గర,కొత్తమొల్గర,వెల్కిచర్ల,భట్టుపల్లి,తాటిపర్తి, తాటికొండ,అన్నాసాగర్‌లతో పలు గ్రామాలలో దుర్గామాత విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.ఇక మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్‌లోని సాక్షిగణపతి దేవాలయంలోకొలువుధీరిన జ్ఞానసరస్వతీ అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి.సోమవారం జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్-కవిత దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇక్కడ భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఇక భూత్పూర్ పట్టణ కేంద్రంలోని శ్రీఅంజనేయస్వామిఆలయంలో ప్రతిష్ఠించిన దుర్గామాతకు నిత్యం ప్రత్యేక పూజలు చేస్తున్నారు.అనునిత్యం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఏడో రోజు సోమవారం అమ్మ



అమ్మవారు సన్నిధిలో అఖండ భజన నిర్వహిస్తున్న భక్తులు

వారు సరస్వతీమాతగా భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా అఖండ భజనలు,ప్రత్యేక హోమాలు నిర్వహించారు.అఖండ భజనలో మండలంలోని దాదాపు పది గ్రామాలకు చెందిన భజన పరులుకృష్ణయ్యగౌడ్,బజారు పరుశురాం,గొడుగుమూర్తి, రాములు, చంద్రమౌళి,గడ్డం శ్రీనివాసులు,శ్యామ్,చీపుర్ల సాయిలు పాల్గొనగా,ప్రత్యేక హోమం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, బజారు పరుశురాం,బోరింగ్ నర్సింహులుతో పాటు బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ అశోక్‌గౌడ్,గొడుగు వెంకటరాజు,కడప వెంకటనారాయణ,వడ్ల బ్రహ్మయ్య, పులగుర్ల మల్లేష్,చీపుర్ల భీంసేన్,సత్తూర్ సురేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియాపై రైతులకు అవగాహన సదస్సు

**గద్వాల టౌన్ సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సింగిల్ విండోకార్యాలయంలో సోమవారం నానోయూరియాపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు సింగల్ విండో అధ్యక్షుడు శేషంపల్లి తిమ్మారెడ్డి, వ్యవసాయశాఖ అధికారి రాజశేఖర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సింగల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి మాట్లాడుతూ సహకార సంఘం అభివృద్ధి పథంలో నడవాలంటే రైతులు ఎల్ టి, క్రాప్ లోన్లు రెగ్యులర్గా కట్టి ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకోవాలని ఆయన సూచించారు. సహకార సంఘం ప్రతి సంవత్సరం వరి,కందులు మొక్కజొన్న,తదితర పంటలు కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులందరూ సకాలంలోఅందుబాటులో ఉన్నకేంద్రాలకు తీసుకొచ్చి అమ్మకాలుచేసుకోవాలన్నారు. రైతులకు సబ్సిడీపై యూరియా, జిలుగా, విత్తనాలు ఇవ్వడంతోపాటు రైతులకు వ్యవసాయ పనిముట్లు కూడా అందజేయడం జరుగుతుందనీ తెలిపారు. ఇప్పుడిప్పుడే సంఘం లాభాల బాటలో నడుస్తుందని ప్రస్తుతం సంఘము అభివృద్ధికి రైతులందరూ సహకారం తోడ్పాటు అందించాలన్నారు. నానో యూరియా రైతులకు యాసంగి సీజన్లో కూడా అందజేస్తామని, ఎవరు కూడా ఎలాంటి అపోహాలు గురి కావద్దని తమకు కావలసిన ఎరువులు మాత్రమే తీసుకొని వాడుకోవాలన్నారు. నానో యూరియా వాడడం వల్ల పంట దిగుబడి ఎక్కువగా వస్తుందని రైతులు దృష్టి సారించి వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో రాజశేఖర్,సింగల్ విండో సీఈవో కిరణ్ కుమార్ రెడ్డి, డైరెక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి



## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల

**ఇటిక్యాల సెప్టెంబర్29, ప్రభాతవార్త:** 19 నెలల కాలం అనంతరం రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఎట్టకేలకు సోమవారం రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుమిదిని ఎన్నికల షెడ్యూలు విడుదలచేశారు. ఎన్నికలను నిర్వహించేందుకు అక్టోబర్ 9న నామినేషన్లకు నోటిఫికేషన్ విడుదల చేయనుంది. రాష్ట్రంలో 31 జిల్లాలు 565 మండలాలలో 5.749 ఎంపీటీసీ స్థానాలు.656 జడ్పిటిసి స్థానాలకు ఎన్నికలను రెండు విడతలుగా నిర్వహిస్తుందని అదేవిధంగా మూడు విడతలుగా సర్పంచులు వార్డ్ మెంబర్లకు ఎన్నికలను నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి వివరించారు. అయితే అక్టోబర్ 23. 27న జడ్పిటిసి ఎంపిటిసిల ఎన్నికలు. అక్టోబర్31.. నవంబర్ 4.8 తేదీలలో సర్పంచ్ వార్డు మెంబర్లకు ఎన్నికలు జరగనున్నాయి. జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల ఫలితాలు నవంబర్ 11వ తేదీన ఓట్ల లెక్కింపు ఫలితాలు ఉంటున్నట్లు ఎన్నికల కమిషనర్ తెలిపారు. **ఇటిక్యాల మండలంలో సర్పంచుల రిజర్వేషన్లు:** ఇటిక్యాల మండలంలోని 14 గ్రామ పంచాయతీలు ఉండగా బీసీలకు కులగణన. ఎస్సీఎస్టీలకు 2011 జనాభా ప్రకారం అధికారులు గ్రామ సర్పంచులు వార్డ్ మెంబర్లకు రిజర్వేషన్లు ఖరారు చేశారు. సర్పంచుల వారిగా సాతర్లలో ఎస్సీ మహిళ.చాగాపురం, షాబాద్,ఎస్సీ జనరల్ గోపాల్ దిన్నె, పెద్దదిన్నె,వావిలాల గ్రామాలకు బీసీ మహిళ, మునగాల,శనగపల్లి, శివనంపల్లి గ్రామాలకు బీసీ జనరల్,బుడ్డారెడ్డిపల్లి మొగలిరావల్,చెరువు గ్రామాలకుజనరల్ మహిళ,ఇటిక్యాల,నక్కలపల్లి,ఉదండాపురం గ్రామాలకు జనరల్ స్థానాలను ఖరారు చేశారు. **7ఎంపిటిసి స్థానాల రిజర్వేషన్లు:** ఇటిక్యాల మండలంలో 7 ఎంపిటీసీ స్థానాలు ఉండగా ఇటిక్యాల ఎస్సీ జనరల్. పెద్దదిన్నె ఎస్సీ మహిళ, సాతర్ల, మునగాల, గ్రామాలకు బీసీ జనరల్. షాబాద్ బీసీ మహిళ, ఉదండాపురం జనరల్ మహిళ,చాగపురం జనరల్ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేశారు. అదేవిధంగా మండలంలోని 14 గ్రామపంచాయతీలలో 130 వార్డులకు జనాభా ఆధారంగా రిజర్వేషన్లు కేటాయించగా అంతేకాక 7 ఎంపిటిసి స్థానాలకు కూడా రిజర్వేషన్లు వారిగా ఆయా పార్టీల ఆధ్వర్యంలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికలకు సిద్ధమవుతున్నారు.

## స్థానిక సర్పంచుల రిజర్వేషన్ల ఖరారు

**నవాబుపేట, సెప్టెంబరు29 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన ఎన్నికల నోటిఫికేషన్ సందర్భంగా గ్రామ పంచాయతీ మరియు వార్డు మెంబర్ల రిజర్వేషన్లు అధికారికంగా ఖరారు చేశారు. నవాబుపేట మండలం గ్రామాల వారీగా బటోన్ పల్లి తండా ఎస్టీ మహిళ. చెన్నారెడ్డి పల్లె జనరల్ మహిళ. చౌడూరు బిసి మహిళ. ధర్పల్లి ఎస్సీ మహిళ. దయ పంతులపల్లి ఎస్సీ మహిళ. దేపల్లి బిసి మహిళ. దొడ్డిపల్లి ఎస్సీ మహిళ. గురుకుంట బీసీ జనరల్. అజిలాపూర్ బిసి మహిళ. హనుమసాని పల్లె బీసీ జనరల్. ఇప్పటూరు బీసీ జనరల్. జంగమయ్యపల్లి జనరల్ మహిళ. కాకరజాల జనరల్. కాకర్జాల తాండ ఎస్టి జనరల్. కాకర్లపాడు బీసీ జనరల్. కామారం బీసీ జనరల్. కారుకొండ బీసీ మహిళ. కారూరుఎస్సీ జనరల్.కేశవరావుపల్లి ఎస్సీ జనరల్. కిషన్ గూడా ఎస్టీ జనరల్. కోళ్లగుట్ట తండా ఎస్టీ మహిళ. కొల్లూరు ఎస్టీ జనరల్. కొండాపూర్ జనరల్. కూచూరు జనరల్. లింగంపల్లి ఎస్సీ జనరల్. లోకి రేవు బిసి మహిళ. మల్లారెడ్డి పల్లె జనరల్. మెట్టుగడ్డ తాండ ఎస్టీ జనరల్. నవాబుపేట జనరల్ మహిళ. పల్లెగడ్డ జనరల్. పోమల్ బిసి మహిళ. పొట్టోని పల్లి తండా ఎస్టి మహిళ. రామ్‌సింగ్ తండాఎస్టీ మహిళ. రేకుల చౌడపూర్ జనరల్ మహిళ. రుద్రారం ఎస్సీ జనరల్. సిద్దోటం బిసి జనరల్. తీగల పల్లి జనరల్ మహిళ. తిమ్మాయపల్లి జనరల్. ఊరంచుతాండ ఎస్పీ జనరల్. వెంకటేశ్వర తండా ఎస్టీ మహిళ. ఎనుమనుగండ్ల బీసీ జనరల్ గా 42 గ్రామ పంచాయతీలకు గాను రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు.

## లింగాల మండలంలోని గ్రామ పంచాయతీల రిజర్వేషన్లు ఖరారు : ఎంపీడీవో చంద్రశేఖర్

**లింగాల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** మండలంలోని 23 గ్రామ పంచాయతీల్లో గ్రామ పంచాయతీల సర్పంచులకు, వార్డు సభ్యులకు రిజర్వేషన్ ఖరారైనట్లు ఎంపిడిఓ చంద్రశేఖర్ సోమవారం తెలిపారు. క్యాంపు రాయవరం గ్రామానికి బిసి పురుషులు, స్త్రీలు, అంబట్ పల్లి గ్రామానికి జనరల్ మహిళా, రాంపూర్ గ్రామానికి బిసి పురుషులు, స్త్రీలు,కొత్తకుంటపల్లి గ్రామానికి బిసి మహిళా, కోమటికుంట గ్రామానికి ఎస్సీ పురుషులు,స్త్రీలు,వల్లభాపూర్ గ్రామానికి బిసి మహిళా, చెన్నంపల్లి గ్రామానికి ఎస్టీ మహిళా, కొత్త చెరువు తాండ గ్రామానికి ఎస్టీ మహిళా, దత్తారం గ్రామానికి బిసి పురుషులు,స్త్రీలు,సూరపూర్ గ్రామానికి ఎస్టీ పురుషులు, స్త్రీలు,ఆవుసలికుంట గ్రామానికి ఎస్టీ మహిళా, జీల్గుపల్లి గ్రామానికి ఎస్టీ పురుషులు, స్త్రీలు, బాకారం గ్రామానికి ఎస్సీ పురుషులు, స్త్రీలు, లింగాల బిసి మహిళా, రాయవరం బిసి పురుషులు, స్త్రీలు, శాయిన్‌పేట బిసి మహిళా,మాగ్దుంపూర్ ఎస్సీ మహిళా,పద్మనపల్లి జనరల్,అప్పాయిపల్లిఎస్టీ మహిళా,అప్పాపూర్ పెంటఎస్టీ మహిళా, ధారారం ఎస్టీ పురుషులు, స్త్రీలు, మాల్లోని చెరువు తాండ ఎస్టీ పురుషులు, స్త్రీలు, శ్రీరంగపూర్ ఎస్టీ పురుషులు, స్త్రీలు గ్రామాల వారీగారిజర్వేషన్ ఖరారైనట్లు ఎంపిడిఓ చంద్రశేఖర్ తెలిపారు. ఈ రోజునుంచి ఎన్నికలకోడ్ అమల్లోకివచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

## భరతమాతకు రెండు కళ్ళు సైనికులు,ఆర్‌ఎస్‌ఎస్

**దసరా రోజున ప్రతి ఇంటిపై కాషాయ జెండా ఎగరాలి**

**శ్రీఆదిత్య పరాశ్రీ స్వామీజీ**

**ఊట్కూర్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** ఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో వెలసిన అంబాత్రయ క్షేత్రంలో సోమవారం మహాగౌరీ అమ్మవారిగా భక్తులకు దివ్యదర్శనం కలిగింది. ఈ సందర్భంగా శత చండీ హోమం, లక్షపుష్పార్చన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించబడ్డాయి. అంబాత్రయ క్షేత్రం



మాట్లాడుతున్న శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామీజీ

వ్యవస్థాపకులు శ్రీఆదిత్య పరాశ్రీ స్వామి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, దేశం, ధర్మం, జాతీయత భావాలను కాపాడే ఒక గొప్ప సంస్థ ఆర్‌ఎస్‌ఎస్ గురించి విశేషంగా చెప్పారు. స్వామీజీ ప్రకారం, భరతమాతకు రెండు కళ్ళు ఉన్నట్లే ఒకటి దేశ సరిహద్దుల్లోని సైనికులు, రెండవది ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు. స్వచ్ఛమైన, నిష్కలుషమైన ఆర్‌ఎస్‌ఎస్ దేశానికి నిజమైన పిల్లర్” అని పేర్కొన్నారు.ఆర్‌ఎస్‌ఎస్ స్థాపనకు దసరా నాటికి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంలో స్వామీజీ శుభాభినందనలు తెలిపారు. భక్తులను ఉద్దేశించి, భరతమాత బిడ్డలమని చెప్పుకునే ప్రతి హిందువు తన ఇంటి మీద కాషాయ జెండా ఎగరవేయాలి.కాషాయ పతాకాన్ని ఎరగనివారు ధర్మ ద్రోహులవుతారు” అని పిలుపునిచ్చారు. అంతేకాక, కొందరికి ఆర్‌ఎస్‌ఎస్ అర్థం కాకపోయినా, దేశం కోసం అంకితభావంతో ఉన్నవారు దానిని ప్రేమించాల్సిన అవసరం ఉందని స్వామీజీ తెలిపారు.



అమ్మవారికి చీర సారె వడిబియ్యం సమర్పించిన మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్

## శ్రీసరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు

**పెబ్బేరు, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపాలిటీలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని ఎనిమిదవ రోజు సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారిని పెబ్బేరు మున్సిపాలిటీ మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్ దర్శనం చేసుకున్నారు. పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం అమ్మవారికి "చీర సారె" లతో ఒడి బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.





సరస్వతీదేవి అవతారంలో దర్శనమిస్తున్న అమ్మవారు, కలశాల ఊరేగింపులో మహిళలు

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు29 ప్రభాతవార్త:** నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో వాసవి మాతను సరస్వతి దేవిగా అలంకరించడం జరిగింది. ఎనిమిదవ రోజు అమ్మవారిని 51 ద్రవ పదార్థాలతో ఘనంగా ఊరేగింపు చేసి అమ్మవారికి వాసవి కన్యకా పరమేశ్వరి ఘనంగా అభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు ఉన్నారు.

## దొరికిన వెండి కాళ్ల పట్టిని పోలీస్ స్టేషన్‌లో అందజేసిన కరాటే విద్యార్థులు

■ అభినందించిన ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్



**లింగాల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** రోడ్డుపై దొరికిన వెండి వస్తువును పోలీస్ స్టేషన్‌లో అప్పగించి తమ నిజాయితీని చాటుకున్నారు కరాటే నేర్చుకుంటున్న విద్యార్థులు. లింగాలలో ముఖేష్ కరాటే అకాడమీలో కరాటే శిక్షణ పొందుతున్న కార్తీక్, కార్తికేయ, దిలీప్‌లు రోజు మాదిరిగానే సోమవారం ఉదయం కరాటే తరగతులకు వెళుతున్న క్రమంలో పోస్ట్ ఆఫీస్ సమీపంలో ఒక వెండి కాళ్ళ పట్టి దొరికింది. తమకు దొరికిన అట్టి కాళ్లపట్టిని పోలీస్ స్టేషన్‌లోకి వచ్చి ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ కు అప్పగించి శభాష్ అనిపించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లుగౌడ్ మాట్లాడుతూ చిన్నతనంలోనే చక్కని క్రమశిక్షణ అలవర్చుకుంటూ నీతి, నిజాయితీ,నైతిక విలువలను కలిగి ఉండడం స్ఫూర్తిదాయకమని కరాటే విద్యార్థులను మెచ్చుకున్నారు.ఆత్మస్థైర్యం కోసం చిన్నతనంలోనే కరాటే విద్యను నేర్పిస్తూ సత్ప్రవర్తనతో మెలిగే విధంగా తీర్చిదిద్దుతున్న చిన్నారుల కుటుంబ సభ్యులను,గురువులను, కరాటే మాస్టర్ ముకేష్‌ను అభినందించారు. కాళ్లపట్టిని పోగొట్టుకున్న బాధితులు తగిన ఆధారాలతో రెండవ కాళ్లపట్టిని తీసుకొని పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని సూచించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**శ్రీరంగాపూర్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన జమ్మన్న రంగస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న అంబేద్కర్ కాలనీ ఉద్యోగులు, ఉపాధి కార్మికులు, ప్రజా ప్రతినిధులు ఆర్థిక సహాయంగా పదివేల రూపాయలు అంబేద్కర్ యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కాలనీ పెద్దలు కమిటీ సభ్యులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలు

**దామరగిద్ద, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సద్దుల బతుకమ్మ సందర్భంగా బతుకమ్మ సంబరాలు జరిగాయి. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. జయ చెంద్రమోహన్, అసంక్రమణ వ్యాధుల నియంత్రణ అధికారి బాలాజీ రావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుదేష్ణ కలిసి బతుకమ్మ ఆడారు. డాక్టర్లు ఆశ వర్కర్లు ఇతర సిబ్బంది అందరూ కలిసి బతుకమ్మ పేర్చి బతుకమ్మ చెట్టు ఆటపాటలతో బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో డా. హరిచందన, డా. ఐశ్వర్య, డా. అంబిక, డా. అమీర్ సోహెల్, డా. భారత్ సింహారెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి ఫార్మసీ ఆఫీసర్, నారాయణ, అశోక్ కుమార్, విజయ్ కుమార్, అరవింద్, వెంకటేష్ సూపర్ వైజర్ కిష్టమ్మ. శ్రీనివాస్ రెడ్డి, ల్యాబ్ టెక్నిషియన్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి వ్యక్తిలో ధర్మాన్ని పెంపొందించడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

**ఆర్ఎస్ఎస్ పాలమూరు విభాగ్ ప్రచారక్ దేవేందర్ రాజు**



సమావేశంలో మాట్లాడుతున్న పుల్లూరు నాగకృష్ణ



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** దేశంలోని ప్రతి వ్యక్తిలో ధర్మాన్ని పెంపొందించడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ పాలమూరు విభాగ్ కార్యకారణీ పుల్లూరి నాగకృష్ణ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ఎస్ఎస్ రాంనగర్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక బ్రహ్మంగారి దేవాలయంలో విజయదశమి ఉత్సవం నిర్వహించారు. కార్యక్ర మంలో ప్రధాన వక్తగా పుల్లూరి నాగకృష్ణ పాల్గొని ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖల తో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని తెలిపారు.హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసంపాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించ బడాలని అన్నారు.ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పూర్వ స్వయంసేవక్ యాదా చారి, స్వయం సేవకులు, కాలనీవాసులు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

■ సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ■ అమ్మవారిని దర్శించుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



సరస్వతి మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**పెబ్బేరు, సెప్టెంబరు29 ప్రభాతవార్త:** దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెబ్బేరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం,వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు, చిన్న సోడా ఈశ్వరి టెంపుల్ దగ్గర, వినాయక్ నగర్ లో వివిఎస్‌కే యూత్, ఎనిమిదో రోజు సోమవారం చదువుల తల్లి సరస్వతి దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచే అమ్మవారి మూలవిరాట్తో పాటు ఉత్సవ విగ్రాహానికి ఆలయ అర్చకులు పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణానికి చెందిన ఆర్యవైశ్య దంపతులు పూజలో కూర్చుకున్నారు. అనంతరం దాదాపు 100 మందికి పైగా మహిళలు చిన్నమ్మ వారికి ఒడి బియ్యం పోశారు. వివిధ రకాల చీరలను సమర్పించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహంతో పురుషులు, మహిళలు పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం తీరొక్క పూలతో బతుకమ్మలను తయారు చేసి మహిళలు, చిన్నారులు బతుకమ్మ ఆడారు. అనంతరం ఆలయ అర్చకులు మహా మంగళహారతి నీరాజనం ఇచ్చి భక్తులకు తీర్థ, ప్రసాదాలను అందజేశారు. దాతల సహకారంతో ఆర్యవైశ్య సంఘం సభ్యులు అన్నప్రసాదం, అల్పాహారం వితరణ చేశారు. దేవీ నవరాత్రులను పురస్కరించుకొని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరిఅమ్మవారిని దర్శించుకున్నారు.ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆయనకు తీర్థ, ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు అల్పాహారాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య, మహిళ, యువజన కమిటీల సభ్యులు, ఒకటి విరక్షత్రియా సేవా సంఘం,వివిఎస్‌కేయూత్‌సభ్యులు,కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్‌తో వైద్యాధికారుల కుమ్మక్కు..

- ఈపీఎఫ్ స్వాహా చేసిన ఘనులు
- మూడేళ్లుగా జమ చెయ్యని కాంట్రాక్టర్
- అడిగినా, ఆందోళనలు చేపట్టినా.. కక్ష్యసాధింపు చర్యలు
- ప్రశ్నించిన వారిపై అధిక పనిభారం
- వనపర్తి జిల్లా దవాఖానలో ఇష్టారాజ్యం




**వనపర్తి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** జిల్లాలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో విధులు నిర్వర్తిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మూడేళ్లుగా కాంట్రాక్టర్ ఈఎస్ఐ, ఈపీఎఫ్ ఖాతాలో జమ చేయట్లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, సిబ్బంది నానా ఇబ్బందులు పడుతున్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్, స్వీపర్లు జిల్లా వ్యాప్తంగా 290 మంది ఔట్ సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారు.

**పనిచేస్తున్న సిబ్బంది సంక్షేమం అధికారులకు పట్టదా...?!** చెమటోడ్చి పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కు ఈఎస్ఐ యాక్ట్ 1948 గానీ, ఈపీఎఫ్ యాక్ట్ 1952 సమర్థవంతంగా అమలవుతుందా అంటే లేదనే సమాధానం వినిపిస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందిగా దశాబ్దా కాలంగా చేస్తున్న.. వారికి కాంట్రాక్టర్లు సరిగ్గా ఈఎస్ఐ, ఈపీఎఫ్ ఖాతాలో జమ చేయట్లేదు అని పలుమార్లు కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు మొరపెట్టిన అధికారులు పట్టించుకోకపోవడంచాలా విడ్డూరం. ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలు పనిచేస్తున్న సిబ్బంది సంక్షేమం కోసం ప్రభుత్వ నిబంధనలు పాటిస్తుంటే... ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందికి కనీస వసతులు సమకూర్చడం లేదని వాపోతున్నారు. లేబర్ ఆఫీస్,ఉపాధి కల్పన శాఖఅధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో విచారించి సిబ్బందికి కనీస వసతులతోపాటు వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం వర్తింపజేసే పద్దులను సక్రమంగా అమలుపరిచేవిధంగా కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**ఇచ్చే వేతనాల్లో కోతలా!:** ప్రతి సామాన్యుడు ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బందికి కనీస గౌరవేతనం 18వేలు ఇవ్వాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కానీ సామాన్యులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్న జీవనోపాధి కోసం అరకొర వేతనాలతో పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలలో కూడా కోతలు విధించారని ఆరోపణలుఉన్నాయి. ఇటీవలవనపర్తి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో కాంట్రాక్టర్ నిర్వాకంపై ప్రజా సంఘం నాయకుడు ఆధారాలతో సహా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. బాధ్యతయుతమైనఉద్యోగంలో ఉన్నప్రభుత్వ అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై కార్మికులకు దక్కాల్సిన సంక్షేమాన్ని పట్టించుకోవట్లేదు అని కార్మికులు మొర పెట్టుకున్న పరిస్థితులు దాపరిస్తున్నాయి.

**అవినీతి ఏజెన్సీపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి...**
**ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి. సురేష్ కుమార్**



మూడేళ్ల కార్మికుల డబ్బులు అవినీతికి పాల్పడిన సొమ్మును కార్మికులకు ఏరియర్స్ తో చెల్లించాలి. అవినీతి ఏజెన్సీల లైసెన్సు లు రద్దుచేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. ఏజెన్సీల విధానం రద్దు చేసి నేరుగా కార్పొరేషన్ ద్వారా కార్మికులకు ప్రభుత్వం వేతనాలు చెల్లించాలి.

**ఏజెన్సీ కాంట్రాక్టర్ అక్రమాలతో నిండముంచారు...**
**అనిల్, పారిశుద్ధ్య కార్మికుడు**



కొన్ని ఏండ్లుగా పారిశుద్ధ కార్మికుడిగా పనిచేస్తున్నాం. కానీ ఈఎస్ఐ , ఈపీఎఫ్ సక్రమంగా జమ కావడం లేదు. మా కుటుంబ సభ్యులు అనారోగ్యన బారిన పడితే ఈఎస్ఐ డిస్పెన్సరీ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అవినీతి ఏజెన్సీలతో మాకు ముప్పు ఉంది. ఇలాంటి ఏజెంట్లను ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి.

**పట్టించుకునే నాథుడు కరువయ్యారు...**
**ఎండి సత్తార్ సెక్యూరిటీ గార్డ్**



ఈఎస్ఐ, ఈపీఎఫ్ సక్రమంగా జమ కావడం లేదు. ఇచ్చే జీవితంలో 12 ఇవ్వాల్సి ఉండగా.. దాని గురించి పట్టించుకోని దౌర్భాగ్యంగా ఉంది. పని చేపించు కుంటున్నారు కానీ. మమ్మల్ని అధికారులు సైతం పట్టించుకోవడం లేదు. జీవో ప్రకారం వేతనాలుసరైన సమయానికిస్తూ.. ఈఎస్ఐ, ఈపీఎఫ్ సక్రమంగా జమ చేయాలి.

## ఆరోగ్య కేంద్ర పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి : కలెక్టర్

**నారాయణ పేట, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణ కేంద్రంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సోమవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సెంటర్‌లోని గదులను పరిశీలించి అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా లేదా అని వైద్య సిబ్బందిని ప్రశ్నించారు. ఆరోగ్య సేవలపై రోగులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్ని గదుల కిటికీలకు జాలి తెర ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ సైతం రక్త పరీక్ష చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జయ చంద్రమోహన్, హెల్త్ సెంటర్ వైద్య అధికారి డా.నరసింహారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం వంటి ఏర్పాట్లలో పూర్తిస్థాయిగా సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, డిప్యూటీ సీఈఓ గోపాల్‌నాయక్, నాగర్‌కర్నూల్ జిల్లాకు నూతనంగా కేటాయించిన డిప్యూటీ కలెక్టర్లు పిహర్షవర్ధన్,టి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గద్వాలలో భారీ వర్షం

### జలమయమైన రహదారులు



రోడ్లపై నీరు నిలవడంతో ఇబ్బందులకు గురవుతున్న వ్యాపారులు, వాహనదారులు

**గద్వాల టౌన్ సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలో భారీ వర్షం కురవడంతో రహదారులన్నీ జలమయం అయ్యాయి. సోమవారం సాయంత్రం పట్టణంలో భారీ వర్షం కురవడంతో బాటసారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పట్టణంలోని పాత బస్టాండు, కూరగాయల మార్కెట్, జానకమ్మ సత్రం పలు ప్రాంతాలుజలమయం అయ్యాయి. సోమవారం సంత జరగడంతో పండగ సందర్భంగా పలు దుకాణాల్లో షాపింగ్ కోసం వచ్చిన పట్టణ వాసులు తీవ్ర ఇబ్బందులకు పడ్డారు. అదేవిధంగా వాహనదారులు , బాటసారులు జలమయం అయిన రహదారుల మీదుగా వెళ్ళుటకు పలు రకాల ఇబ్బందులు పడ్డారు. నీట మునిగిన రోడ్లపై ఎక్కడ గుంతలుఉన్నాయో, ఎక్కడ ఏ స్పీడ్ బ్రేకర్ ఉందో తెలియక ప్రమాదాలకు గురయ్యారు. సంబధిత అధికారులు స్పందించి వర్షం నీరు రహదారులపై నిలవకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జిల్లా మత్స్యకార సహకార సంఘం మాజీ అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ

**భూత్పూర్,సెప్టెంబర్29,ప్రభాతవార్త:** తమ పార్టీలో కొనసాగుతున్న తమ పార్టీ కార్యకర్తల్ని ఇండ్లిపిస్తామని,ఎల్ఓసీ చెక్కులిప్పిస్తామని చెప్పి,మభ్యపెట్టి బలవంతంగా కాంగ్రెస్ కండువాలు కప్పి తమ పార్టీ కార్యకర్తల్ని కాంగ్రెస్ నాయకులు మోసం చేశారని,వారు తిరిగి సోమవారం తమ పార్టీలోనే కొనసాగేందుకు ఇష్టపడి స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరారని జిల్లా మత్స్యసహకార సంఘం మాజీ అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ తెలిపారు. పోతులమడుగు గ్రామానికి చెందిన సన్నవండ్ల చంటి, యాదమ్మ, సాయి,రాజు,దేవేందర్,సిరిగిరి హుస్సేన్,సుశీల,కల్లెం అంజయ్య, కల్లెం వేణు బీఆర్ఎస్‌లో చేరారని,వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి తిరిగి ఆహ్వానించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు పోలీస్ వెంకట్‌రెడ్డి,రమేష్‌చందర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు కోట్ల రాములు,బోయిని కృష్ణయ్య,మనెమోని వెంకటేష్,సి రాజారెడ్డి,కె యాదయ్య,ఎం ఆశన్న,ఎం అంజన్న,ఎం అంజయ్య,ఎంశ్రీనివాసులు,ఎస్‌ఎల్లేష్‌కుమార్,కరెమోని కేశవులు, కెబక్కన్న తదితరులు పాల్గొన్నారు.

## గూడు లేని వారి గోస తీర్చడానికి ఇందిరమ్మ ఇండ్లు

**నవాబు పేట, సెప్టెంబ్బ 29 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కాకర్జాల తండాలో ఇందిరమ్మ ఇండ్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ అందజేసిన అనంతరం మే నెలలో కురిసిన భారీ వర్షానికి ఇల్లు కూలిపోవడం జరిగింది. సంతోష్ నాయక్ వినతి మేరకు కాంగ్రెస్ మండల నాయకులకు ఇల్లును చూయించడం జరిగింది.వెంటనే అక్కడే ఉన్న ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లాగానే వెంటనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి, దుష్యంత్ రెడ్డికి రుణపడి ఉంటామని లబ్ధిదారుడు ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం, దేపల్లీ వెంకటేశ్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భాస్కర్‌నాయక్, ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్ నాయక్ , ఇందిరమ్మ కమిటీ సభ్యులు మూడావత్ లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచ్ బుడ్డ నాయక్, సిద్దోటం వెంకటేశ్, నెత్తికొప్పుల శంకర్, గోవింద్ నాయక్,శంకర్ నాయక్ పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్ ఫైవ్‌మెన్ కమిటీలు

(మొదటి పేజీ తరువాయి)

మండలాల నుంచి తమకు అందిన నివేదికలపై అందరితో చర్చించి అవసరమైతే ఆయా మండలాలను సందర్శించి, మండల సలహా కమిటీలు ఇచ్చిన నివేదికలను సరిచూసుకొని నియోజకవర్గ స్థాయి నివేదికను తయారు చేయాలని అనిరుధ్‌రెడ్డి సూచించారు. నివేదికను ఎమ్మెల్యేగా తనతోపాటుగా డీసీసీ,పీసీసీలకు సమర్పించాలని వివరించారు. మండలస్థాయి సలహా కమిటీల నివేదికలు నియోజకవర్గ కమిటీకి అక్టోబర్ 5వ తేదీ లోపుగా సమర్పించాలని, అలాగే నియోజకవర్గ స్థాయిసలహా కమిటీ తన నివేదికను అక్టోబర్ 7వ తేదీ లోపుగా సమర్పించాలని కోరారు. ఈ గడువు ఎట్టి పరిస్థితుల్లోనూ పొడిగించబడదని అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు.

## స్థానిక 'హల్‌చల్'

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే నెల 9ననామినేషన్లు,23న పోలింగ్,రెండో విడత 13న నామినేషన్లు,27న పోలింగ్ నవంబర్ 11న కౌంటింగ్ ఫలితాలు వెల్లఢిస్తారని షెడ్యూల్‌విడుదలైంది.ఇక గ్రామపంచాయతీ ఎన్నికలు మూడువిడతలుగా ఎన్నికలు జరుగుతాయనికూడా షెడ్యూల్‌లో పేర్కొన్నారు.ఫేజ్-1 అక్టోబర్ 17న నామినేషన్లు,31న పోలింగ్ అదే రోజు ఫలితాల వెల్లడి,రెండో ఫేజ్ జీపీ ఎన్నికలు 21న నామినేషన్లు,నవంబర్ 4న పోలింగ్ అదే రోజు ఫలితాల వెల్లడి,మూడో ఫేజ్ 25న నామినేషన్లు,నవంబర్ 8న పోలింగ్ అదే రోజు ఫలితాలు వెలువడుతాయని షెడ్యూల్‌లో పేర్కొన్నారు. భూత్పూర్ మండలంలోని పది ఎంపిటీసీ,ఒక జెడ్పీటీసీ,19గ్రామ పంచాయతీల సర్పంచులకోసం ఎన్నికలునిర్వహిస్తున్నారు. ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలకు పార్టీ గుర్తులతో పార్టీ పరంగా ఎన్నికలు జరుగుతుండగా,సర్పంచు ఎన్నికలకు పార్టీలకతీతంగా ఎన్నికలు నిర్వహించనున్నారు.భూత్పూర్‌మండలంలో తాటిపర్తి (జనరల్), తాటికొండ-1(బీసీ జనరల్),తాటికొండ-2(జనరల్ మహిళ), అన్నాసాగర్ (బీసీ మహిళ),పోతులమడుగు(ఎస్సీ జనరల్), పాతమొల్గర(జనరల్),కొత్తమొల్గర(ఎస్టీ మహిళ), మద్దిగట్ల(ఎస్సీ మహిళ),వెల్కిచర్ల(బీసీ మహిళ),కరివెన (జనరల్ మహిళ)లకు రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు రెండు విడతలుగా ఎన్నికలు జరుగగా,సర్పంచి ఎన్నికలు రిజర్వేషన్ల ప్రకారం తాటిపర్తి (జనరల్ మహిళ),కొత్తూర్(బీసీ మహిళ),కరివెన(బీసీ జనరల్), వెల్కిచర్ల (బీసీ జనరల్),భట్టుపల్లి(జనరల్),మద్దిగట్ల(ఎస్సీ జనరల్), కప్పెట (బీసీ జనరల్),కొత్తమొల్గర(జనరల్),పోతులమడుగు(బీసీ జనరల్), అన్నాసాగర్(బీసీ జనరల్),రావులపల్లి(బీసీ మహిళ) ,శేరుపల్లి-హెచ్(ఎస్సీ మహిళ),హస్నాపూర్(బీసీమహిళ), తాటికొండ(జనరల్ మహిళ),పాతమొల్గర(బీసీజనరల్), పెద్దతండా(ఎస్టీ మహిళ), లంబడికుంట తండా(ఎస్టీ మహిళ), ఏవీఆర్ కాలనీ(ఎస్టీ జనరల్), చౌలతండా(ఎస్టీ జనరల్) రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు జరుగనున్నాయి.ఇక భూత్పూర్ ఎంపిపి స్థానం రిజర్వేషన్ ప్రకారం బీసీ మహిళకు కేటాయించగా,రిజర్వేషన్ ప్రకారం జెడ్పీటీసీ బీసీ జనరల్‌కు కేటాయించినట్లు తెలుస్తోంది.



బాదేపల్లి : తాటిచెట్టు మైసమ్మ ఆలయంలో సరస్వతి దేవిగా దర్శనం



జడ్చర్ల : శ్రీరామ సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం



జడ్చర్ల నల్లకుంట చెరువు వద్ద మహిళలతో కలిసి బతుకమ్మ ఉత్సవాల్లో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి